ఆరోజు ఉదయం కాలేజీలో అడుగు పెట్టగానే మరో వార్త తెలిసింది. ప్రశాంతంగా సాగిపోతున్న ఆ జూనియర్ కాలేజీ చరిత్రలో రెండేళ్ళ క్రితం కల్లోలం ప్రారంభమయ్యింది. అప్పటి నుంచి ఎన్నో వింతలు జరుగుతూ వస్తున్నాయి. ఈ రెండేళ్ళలోను ఒక ప్రిన్సిపాల్‌ను ఉద్యోగంలోంచి తీసేశారు. సర్వీసులో సీనియర్ అయిన ఒక లెక్చరర్‌ను సస్పెన్షన్‌లో పెట్టారు. కొందరు టీచర్లు ఉద్యోగాలకు రాజీనామాలు ఇచ్చేసి వెళ్ళిపోయారు. ఒక గుమస్తాను డిస్మిస్ చేశారు. విద్యా శాఖ ఉత్తర్వుల్ని కాలేజీ కమిటీ ఖాతరు చెయ్యడంలేదు. దాన్తో ప్రభుత్వం నుంచి కాలేజీ కమిటీకి 'షోకాజ్' నోటీసులు వస్తున్నాయి. - అలాంటి పరిస్థితులలో కాలేజీ కమిటి వారు పాత కరస్పాండెంట్‌ను మార్చేసి- సత్యమూర్తిని కొత్త కరస్పాండెంట్‌గా నియమించారు. అదీ ఆ రోజు వచ్చిన కొత్త వార్త!

సత్యమూర్తిని తెలియని వాళ్ళెవరూ ఆ ప్రాంతంలో లేరు. కార్మిక నాయకుడుగా అతనికి చాలా పేరుంది. ఆ భారీ కర్మాగారంలో పనిచేస్తున్న సిబ్బంది పిల్లల కోసం ఆ హైస్కూలును జూనియర్ కాలేజీగా మార్పించిన వాడు అతనే! జిల్లా కేంద్రం నుంచి రాజధాని వరకూ వున్న

# మణికర్ణిక

## అంగర సూర్యారావు

అధికార్లను స్వయంగా కలుసుకొని ఆరు నెలలలో ఆర్డర్లు పట్టుకు వచ్చిన ఘనత అతనిదే! అయినప్పటికీ అతనిని కనీసం కాలేజీ 'కమిటీ'లో కూడా వెయ్యలేదు. ఎంత వరకూ అవసరమో అంతవరకూ అతనిని ఆ కంపెనీ అధికార్లు ఉపయోగించుకున్నారు. ఆ తర్వాత ఆ జూనియర్ కాలేజీ దరిదాపులకు కూడా అతను రాకుండా జాగర్త పడ్డారు.

అటువంటిది సరిగా పదేళ్ళ తర్వాత ఆ కంపెనీ అధికార్లతో కూడిన కమిటీ సత్యమూర్తిని ఆ కాలేజీకి కరస్పాండెంట్‌గా నియమించింది. కాలేజీ వ్యవహారాలు తీవ్రమైన సంక్షోభంలో పడిన తర్వాత అతని నెత్తి మీద యీ బాధ్యత పెట్టడంలో వున్న అంతరార్థం ఎవరికీ బోధపడలేదు. అది అభిమానంతో చేసిన పని కాదని అక్కడి వాళ్ళకి తెలుసు! ఆ ఉన్నతాధికార్లకూ సత్యమూర్తికీ మధ్య సత్సంబంధాలు ఎప్పుడూ లేవు. అయినప్పటికీ సత్యమూర్తి పెట్టిన షరతులకు ఒప్పుకొని అతనికి బాధ్యత అప్పగించారు.

ఆ రోజు ఉదయం సత్యమూర్తి కాలేజీలో అడుగు పెట్టాడు. రికార్డులు పరిశీలించాడు. ఆడిట్ రిపోర్టులలో చాలా అవకతవకలు కనిపించాయి. విద్యా శాఖ నుంచి వచ్చిన ఆడిటర్లు కొన్ని లోపాలు ఎత్తి చూపించి - కాలేజీకి రావలసిన గ్రాంటులో కోత పెట్టారు. ఆ లోపాలు సవరించి రిపోర్టు పంపితే - మినహాయించిన డబ్బు తిరిగి యిస్తారు. గత ఐదేళ్ళ నుంచీ ఆ పని జరగలేదు.

సత్యమూర్తి వారం రోజులు శ్రమపడి ఇన్-ఛార్జి ప్రిన్సిపాల్‌తోను, గుమస్తాలతోను ఆ లోపాలుసరిదిద్దించి - రిపోర్టులు తయారు చేసి - అవి స్వయంగా పట్టుకొని రాజధాని వెళ్ళాడు. తొక్కిపెట్టిన గ్రాంటు ఒక లక్షయాభై ఎనిమిది వేలు విడుదల చేయించి ఆర్డర్లు పట్టుకు వచ్చాడు. లోగడ జీతాలు, ఇంక్రిమెంట్లు ఆగిపోయిన వాళ్ళందరికీ డబ్బు చెల్లించడంతో -వాళ్ళంతా సంతోషించారు. ఇది అతను సాధించిన మొదటి విజయం!

మరో నాలుగు రోజులు గడిచే సరికి ప్రభుత్వం నుంచి కరస్పాండెంట్‌కు సంజాయిషీ నోటీసు వచ్చింది. - అందులో - "మీకు మూడు నెలల క్రితం ఒక ఉత్తరం వ్రాశాం. ఏ కారణాల వల్ల ప్రిన్సిపాల్‌ను ఉద్యోగం లోంచి తొలగించారో తెలియ చెయ్యమని అందులో స్పష్టంగా అడిగాం. కానీ మీ దగ్గర నుంచి యింతవరకూ జవాబు రాలేదు. - పదిహేను రోజులలోగా జవాబు రాకపోతే మీ మీద రూల్సును అనుసరించి ఎందుకు చర్య తీసుకోకూడదో వివరించండి " - అని హెచ్చరించారు.

విశ్వనాథాన్ని ప్రిన్సిపాల్ పదవి నుంచి తప్పించిన సంగతి సత్యమూర్తి లోగడ విన్నాడు. అప్పటికే తల మునకలుగా వున్న తన సమస్యలతో పాటు అందులో వేలు పెట్టడం ఎందుకని అతను కలుగ చేసుకోలేదు. వివరాలు తెలుసుకోడానికి కూడా ప్రయత్నించలేదు.

కానీ యిప్పుడు తప్పించుకోడానికి అవకాశం లేదు. అదిప్పుడు అతని విధి నిర్వహణలో ఒక అంశం అయి కూర్చుంది.

దర్యాప్తు ప్రారంభించాడు. ముందు ఇన్ - ఛార్జి ప్రిన్సిపాల్‌ను పిలిచి అడిగాడు.

"చాలా కారణాలున్నాయండి. ఇంకా ఎంక్వయిరీ జరుగుతోంది" అన్నాడు ఇన్ -ఛార్జి ప్రిన్సిపాల్ రాజారావు.

"ఏమిటీ? రెండేళ్ళ నుంచి ఎంక్వయిరీ జరుగుతోందా?"

"అవునండి! ముగ్గురు ఆఫీసర్లతో ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ యింకా రిపోర్టివ్వలేదు".

"దానికి సంబంధించిన ఫైలు నాకు పంపండి".

ఇన్-ఛార్జి ప్రిన్సిపాల్‌ను పంపేశాడు.

తర్వాత ఒక టీచర్ని పిలిచి అడిగాడు.

"ఆ ప్రిన్సిపాల్ మంచివాడు కాదండీ! పరమ కర్కోటకుడు!" అన్నాడా టీచర్.

"అంటే? - అతనేం చేసేవాడు? అతనిలో లోపాలు ఏమిటో చెప్పండి?" అడిగాడు సత్యమూర్తి.

"కాలేజీ అంతా అతని స్వంత సామ్రాజ్యంలాగ చూసుకొనేవాడు. మేనేజ్‌మెంట్ ఏం చెప్పినా చేసేవాడు

### ఊచకోత

అరటి పువ్వులు నవ్వితే

గుండెల్లో
కలలు గెలలు వేస్తున్నై
కానీ
చివరకి మిగిలేది
'ఊచ' కోత

-రామసూరి

కాదు. అడ్డు చెబుతూ వుండేవాడు. టీచర్లను రాచి రంపాన పెట్టేవాడు. ఎవరి మాటో ఎందుకు? నాకే అపకారం చేశాడు. నాకు లీవు అకౌంట్‌లో సెలవులు వున్నా - సాంక్షన్ చెయ్యకుండా జీతం కోసేశాడు. నా అప్పీలు యింకా మీ ఆఫీసులో పెండింగ్‌లో వుంది. కొంచెం చూడండి.'' అని చెప్పి ఆ టీచర్ వెళ్ళి పోయాడు.

అతను వెళ్ళిన తర్వాత ఆఫీసు గుమస్తాను పిలిచి:

''ఆ టీచర్‌కు సెలవు ఎందుకు సాంక్షన్ చెయ్యలేదు?'' అడిగాడు.

'' ఆయనకు వేరే వ్యాపారం వుందండి. సెలవు చీటి యివ్వకుండా వెళ్ళిపోతూ వుంటాడు. ఆ తర్వాత ఎప్పుడో వచ్చి లీవు లెటర్ యిస్తూ వుంటాడు. పాత ప్రిన్సిపాల్‌గారు ఆయనకు రెండుసార్లు వార్నింగ్ యిచ్చి మూడోసారి 'లాస్ ఆఫ్ పే' చేశారు. ఇదుగో లీవ్ అకౌంట్ చూడండి.'' అంటూ సర్వే రిజిస్టర్ తెచ్చి సత్యమూర్తి ముందు పెట్టాడు గుమస్తా!

అతను చెప్పింది నిజమే! ఆ టీచర్ ఎక్కువ సెలవులు వాడుకున్నట్టు లీవు ఆకౌంట్‌లో కనిపిస్తోంది. - ఇప్పటి ఇన్-ఛార్జి ప్రిన్సిపాల్ కాలంలో కూడా ఆ టీచర్ సెలవులు పెట్టాడు. అయినా అబ్జెక్షన్లు లేకుండా సాంక్షన్ అయ్యింది.

ఆ జూనియర్ కాలేజీతో పాటు హైస్కూలు వ్యవహారాలు కూడా ప్రిన్సిపాల్ చూసుకోవాలి. టీచింగ్, నాన్- టీచింగ్ సిబ్బంది యాభై ఆరు మంది వున్నారు.

పదిహేను మంది మినహా మొత్తం సిబ్బంది అంతా పాత ప్రిన్సిపాల్‌కు వ్యతిరేకంగా చెప్పారు. ఇప్పటి ఇన్-ఛార్జి ప్రిన్సిపాల్ కాలంలోనే హైస్కూలు, కాలేజీ వ్యవహారాలు సాఫీగాజరిగి పోతున్నాయని మెచ్చుకున్నారు.

అయినా సత్యమూర్తికి సంతృప్తి కలగలేదు. ఇందులో ఎక్కడో, ఏదో లోటు వుందనుకున్నాడు. ఇదివరకటి కరస్పాండెంట్లు కంపెనీలో కూర్చుని - కాలేజీ వ్యవహారాలు సరిగా చూసేవారు కాదు. అక్కడే కాగితాలు సంతకాలు పెట్టి పంపేవారు. ఎప్పుడో, ఎంతో అవసరం పడితే కాని కాలేజీలో అడుగుపెట్టే వారు కాదు. సత్యమూర్తి - అలా కాకుండా - ప్రతిరోజూ వచ్చి కూర్చుంటున్నాడు. పెదవి మెదపకుండా అక్కడ జరుగుతున్న వ్యవహారాలు కనిపెడుతున్నాడు.

సిబ్బందిలో కొందరు వేళకు కాలేజీకి రావడంలేదు. ప్రతిరోజూ ఆలస్యంగానే వస్తున్నారు. కొందరు వేళకు వచ్చినా చదువు చెప్పడంలేదు. పిల్లలకు ఏదో ఎక్సర్‌సైజ్ యిచ్చి విశ్రాంతి తీసుకుంటున్నట్టు కనిపిస్తున్నారు.

అతను రహస్యంగా జరిపిన దర్యాప్తులో కొన్ని కొత్త సంగతులు తెలిశాయి. కొందరు టీచర్లకు కొన్ని రకాల వ్యాపారాలు వున్నాయి. అవి వాళ్ళ సన్నిహిత బంధువుల పేర్ల మీద జరుగుతున్నాయి. ఇద్దరికి కంట్రాక్టు వ్యాపారాలు వున్నాయి. వాళ్ళకు వాటి మీద జీతం కంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. మిగిలిన వాళ్ళలో కొందరికి ట్యూషన్లు వున్నాయి. ఇంటిదగ్గర అలసిపోయివచ్చినందు వల్ల కాలేజీలో సరిగా పాఠాలు చెప్పలేకపోతున్నారు. - వ్యాపారాలు, ట్యూషన్లు లేకుండా నిజాయితీగా చదువు



దీపావళి శుభాకాంక్షలు!




GWALIOR SUITING
IN A CLASS OF ITS OWN

ట్రవుజర్స్
షర్ట్సు
సఫారీలకు

ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి
గ్వాలియర్ మిల్స్ ప్రెస్టీజియస్ షోరూమ్.

మనోహర్ A.C
బీసెంట్ రోడ్
విజయవాడ
ఫోన్: 77801

ప్రతి మంగళవారం
మీటరు లోపు ముక్కలకు
50% తగ్గింపు
కలదు

దినప్రతికనే
చదవండి!!
ఆంధ్రజ్యోతి
సునిశిత వార్తలకు, సముచిత
వ్యాఖ్యలకు

చెప్పే వాళ్ళు పది, పదిహేనుమంది కంటే ఎక్కువ లేరు.

ఈ పరిస్థితులను మెరుగుపరచటంతేలికైనపనికాదు. నిదానంగా జరగవలసిన పని, - ప్రస్తుతం మాజీ ప్రిన్సిపాల్ వ్యవహారం మీద ప్రభుత్వానికి రిపోర్టు పంప వలసిన అవసరం వుంది. కనక అతని దృష్టిని ఆ విషయం మీద కేంద్రీకరించాడు.

సిబ్బందిలో ఎవరు ఎలాంటివారో - ఎవరి నుంచి సరైన సమాచారం రాబట్టుకోవచ్చో అతనికిప్పుడు ఒక అవగాహన కుదిరింది.

క్రమశిక్షణ నిజాయితీతో -చుట్టూ వున్న తోటి టీచర్లతో నిత్యం తగువులు పడే ఒక టీచర్ని - ఎవరు ఏం చేసినా పట్టించుకోకుండా తన పని తాను మౌనంగా చేసుకుపోయే ఒక తెలుగు పండితుణ్ణి - ఒక జూనియర్ లెక్చరర్ని - ఒక గుమస్తాని- ఒక బంట్రోతును - ఒకరికి తెలియకుండా ఒకర్ని పిలిచి - విడివిడిగా సమాచారం సేకరించాడు. వాటి సారాంశం యిది.

ఆ కాలేజీ పెట్టినప్పటి నుంచివిశ్వనాధం ప్రిన్సిపాల్ గా వున్నాడు. ప్రిన్సిపాల్ మారలేదు కానీ కరస్పాండెంట్లు చాలా మంది మారారు. ఆ కరస్పాండెంట్లలో ఒకరో, ఇద్దరో మినహా విద్యావంతులు కారు. - చిన్న చిన్న టెక్నికల్ క్వాలిఫికేషన్లతో - సర్వీసును బట్టి ఆఫీసర్లయిన వాళ్ళు కరస్పాండెంట్లుగా వస్తూ వుండేవారు. - మొదట ఐదేళ్ళవరకు - ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ ఎవరి హద్దులలో వాళ్ళు ఉన్నంతకాలం వ్యవహారం సాఫీగానే వెళ్ళింది.

అడ్మిషన్ల విషయంలో కరస్పాండెంట్ కలగ చేసు కోవడంతో పేచీ ప్రారంభమయ్యింది. అడ్మిషన్లుదొరకని కొందరు పిల్లల తల్లిదండ్రులు కరస్పాండెంట్ దగ్గర నుంచి రికమెండేషన్ లెటర్లు తెచ్చుకున్నారు. అయినా ప్రిన్సిపాల్ ఆ పిల్లల్ని చేర్చుకోలేదు. కరస్పాండెంట్ కు కోపం వచ్చింది.

ఆ తర్వాత ఒకసారి ఒక టీచర్ పోస్టుకు జరిగిన సెలక్షన్ లో కూడా - ప్రిన్సిపాల్ కు మేనేజ్ మెంట్ కు తీవ్రమైన అభిప్రాయ భేదాలు వచ్చాయి. - సెలక్షన్ కమిటీలో ఒక మెంబరయిన ప్రిన్సిపాల్ - మేనేజ్ మెంట్ వారు సూచించిన కాండిడేట్ ఆ పోస్టుకు పనికి రాదని - అదనపు క్వాలిఫికేషన్లు వున్న ఒక మగ అభ్యర్థి ఆ పోస్టుకు నూటికి నూరు పాళ్ళు అర్హుడని తన రిపోర్టులో వ్రాశాడు. అయినప్పటికీ కమిటీలో వున్న నలుగురు సభ్యులలోను - ముగ్గురు సభ్యులు మేనేజ్ మెంట్ వారి కాండిడేటుకే ఎక్కువ మార్కులు వేయడంతో - నీలమణికి ఆ టీచర్ ఉద్యోగం వచ్చింది.

నీలమణి చేరడంతో ఆ కాలేజీలో ఉద్యోగాలు చేస్తున్న మహిళల సంఖ్య తొమ్మిదికి పెరిగింది. - వర్కు డిస్ట్రిబ్యూషన్ లో మిగిలిన టీచర్ల కంటే నీలమణికి పని ఎక్కువ కేటాయించాడు ప్రిన్సిపాల్, ఏ టీచరైనా సెలవు పెడితే అతని క్లాసు కూడా నీలమణికేవేసేవాడు. దాన్తో ఆమె కాలేజీలో అడుగుపెట్టింది మొదలు - లాంగ్ బెల్ కొట్టేవరకూ ఆమెకు క్షణం కూడా తీరిక లేకుండా పోయింది. ఈ విషయంకూడామేనేజ్ మెంట్ దృష్టికి వెళ్ళింది. ప్రిన్సిపాల్ తన కాండిడేట్ ను వేధిస్తున్నాడనుకున్నాడు కరస్పాండెంట్.

అలాంటి పరిస్థితులలో ఆ కాలేజీ రికార్డులు తనిఖీ

## కాలమ్ దాటని కథ

### ఎర

"మీకు బుద్ధి లేకపోతే నాకైనా వుండద్దూ! నేను వస్తే రాను" విసురుగా అంది కాంతం.

'బాబ్బాబు, నన్ను అర్థం చేసుకోవే కాంతం. ఈ బస్సు తప్పిందంటే అయిదు మైళ్ళు ఉసూరుమంటూ నడవాలే. నేను పండక్కి మంచి చీర కొంటానన్నానుగా' అంటూ బతిమాలాడసాగేడు కనకారావు.

'ఇంక తప్పదురా బాబూ' అనుకొంటూ కాంతం గబగబా చీర మార్చుకుని ముస్తాబయి కనకారావు వెంట బయలుదేరింది.

ఇద్దరూ రోడ్డుమీద కొచ్చేసరికి దూరంగా బస్ వస్తూ కనిపించింది. కనకారావు గబగబా కాంతానికి సూచనలివ్వసాగాడు.

"అదిగో, మొహం అలా మాడ్చుకోకు. కాస్త నవ్వుతూ కొంచెం స్టైల్‌గా నిలబడు. పమిటలా ఒంటి చుట్టుకోకు. కాస్త జారుగా వేసుకో" అన్నాడు.

'ఇన్ని సినిమాలు చూస్తున్నా గ్రహింపు లేదు. పల్లెటూరి వాలకం' అని కోపం గొణుక్కున్నాడు.

"ఏమిటా గొణుగుడు. నేనింటికి పోతానంతే" చిరచిరలాడింది కాంతం.

"అంత పనిచెయ్యకు మహాతల్లీ! అదిగో బస్ దగ్గరికి వస్తోంది. చెయ్యి కాస్త పైకి లేపి ఆపు" అంటూ తొందర చేశాడు కనకారావు.

కాంతం వయ్యారం చూసి కండక్టరు నవ్వుగా ఈల వెయ్యటంతో బస్ ఆగటం, వెంటనే కనకారావు లోపలికెక్కటం వెంటనే జరిగిపోయాయి. చిరునవ్వుతో కాంతంవైపు చూస్తూ కండక్టర్ రైట్ చెప్పాడు.

చిరిగిన చీర పెట్టుకొని రోజులు గడుపుకొంటున్న కొత్త చీర తల్చుకుంటూ కాంతం నిట్టూరుస్తూ ఇంటికి చేరింది.

'లోకంలో పురుషుల పరిస్థితి ఇంత దిగజారిపోయింది ఏమా!' అనుకుంటూ తీసిన సిగరెట్ నోట్లో పెట్టుకొంటూ డ్రైవర్ బస్సు ముందుకు పోనిచ్చాడు.

– జి. కామేశ్వరి

వెయ్యడానికి ఒక అసిస్టెంట్ డైరెక్టర్ వచ్చాడు. అతను రావడమే అసుర సంధ్యలో వచ్చాడు. ఆ సమయంలో వాచ్‌మెన్ తప్ప ఎవరూ కాలేజీలో లేరు. వాచ్‌మెన్ వెళ్ళి ఆ సమీపంలో వున్న ఒక టీచర్ని తీసుకువచ్చాడు. ఆ టీచర్ ఆ ప్రాంతంలో చాలా పలుకుబడి వున్నవాడు. కరస్పాండెంట్‌కు అంతరంగికుడు. అన్ని అలవాట్లు వున్నవాడు.

ఐదు నిముషాలుమాట్లాడగానే ఆఅధికారిఅంతర్యం గ్రహించాడు. అతనిని స్పెషల్ రూంలో కూర్చోబెట్టి ఆఫీసర్ల క్వార్టర్సులోకి వెళ్ళాడు. ఒక అరగంటలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకొని కరస్పాండెంట్‌తో తిరిగి వచ్చాడు టీచరు. ఇద్దరు అధికారులు పది నిముషాలలో ప్రాణ స్నేహితులయ్యారు. ఇద్దరి మధ్యా సీసాలు, గ్లాసులు కదులుతున్నాయి. మాటలు జరుగుతున్నాయి. ప్రిన్సిపాల్ అహంకారం, అతను టీచర్లను పెడుతున్న ఇబ్బందులు, కరస్పాండెంట్ పట్ల అవిధేయత – యింకా యింకా చాలా సంగతులు చెప్పాడు కరస్పాండెంట్! రాత్రి పన్నెండు గంటల వరకూ మంతనాలు జరిగాయి.

మర్నాటి ఉదయం కాలేజీ తెరవగానే రికార్డులు స్క్రూటినీ చెయ్యడం ప్రారంభించాడు అసిస్టెంట్ డైరెక్టర్.

విశ్వనాధానికి ఫస్ట్ క్లాస్ పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ లేదు కనక అతనికి ప్రిన్సిపాల్ పోస్టుకుఅర్హత లేదని,పిల్లల దగ్గర వసూలు చేసే స్పెషల్ ఫీజు అకౌంట్స్ ప్రిన్సిపాల్ సరిగా మెయింటైన్ చెయ్యడం లేదని రిపోర్టు వ్రాసి కరస్పాండెంట్‌కు యిచ్చి వెళ్ళి పోయాడా అధికారి.

ఆ రిపోర్టు చూసి కరస్పాండెంట్ చాలా సంతోషించాడు. ఇంత కాలానికి ప్రిన్సిపాల్ పీలక తన చేతిలోకి చిక్కిందనుకున్నాడు. కాలేజీ కమిటీ సమావేశంజరిపించి ఏకగ్రీవంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నాడు. వాటిని వెల్లడి చెయ్యకుండా రహస్యంగా వుంచాడు.

సరిగా ఆ సమయంలో ఎన్నడూ సెలవు పెట్టని ప్రిన్సిపాల్ ఒకేసారి ఆరు వారాలు సెలవు పెట్టాడు. కరస్పాండెంట్ వెంటనే సెలవు సాంక్షన్ చేశాడు. విశ్వనాధం స్థానంలో ఇన్-ఛార్జి ప్రిన్సిపాల్‌గా రాజారావును వేశాడు.

రాజారావు ప్రిన్సిపాల్‌గా ఛార్జి తీసుకోవడంతోనే ఆ కాలేజీ వాతావరణంలో మార్పు వచ్చింది. సిబ్బంది వేళకు వస్తున్నారా? లేదా? క్లాసులు సక్రమంగా జరుగుతున్నాయా? లేదా? ముఖ్యమైన సంగతులేవీ ఇన్-ఛార్జి ప్రిన్సిపాల్ పట్టించుకోవడంలేదు. లేటుగా వచ్చే టీచర్ల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. లేటు ఐదు నిముషాలు, పది నిముషాలు దాటి రెండు గంటలు వరకూ పెరుగుతోంది. కొందరు టీచర్లు రాకపోవడంతో క్లాసులో వుండవలసిన పిల్లలు ఆవరణలోను, రోడ్డు మీద తిరుగుతున్నారు. చదువు మీద శ్రద్ధ వున్న పిల్లలు చెట్ల క్రింద కూర్చుని చదువుకుంటున్నారు.

ఇన్-ఛార్జి ప్రిన్సిపాల్ కాలేజీ కంటే కాలేజీ కమిటీ పట్ల ఎక్కువ శ్రద్ధా భక్తులు ప్రదర్శిస్తున్నాడు. కరస్పాండెంట్‌కు చెప్పకుండా ఏ పని చెయ్యడం లేదు. కాలేజీలో కంటే కరస్పాండెంట్ దగ్గరే ఎక్కువ సమయం గడుపుతున్నాడు. వారం రోజులు గడిచేసరికి వాళ్ళిద్దరూ మంచి స్నేహితులయ్యారు. కరస్పాండెంట్ కూడా ప్రతి రోజూ సాయంత్రం అయ్యేసరికి కాలేజీకి వస్తున్నాడు. కాలేజీ విడిచి పెట్టిన తర్వాత యిద్దరు చీకటి పడే వరకు అక్కడే కూర్చుంటున్నారు.

ఇన్-ఛార్జి ప్రిన్సిపాల్ రాజారావు రికమెండ్ చేస్తే చాలు! కరస్పాండెంట్ నిముషాల మీదఆర్డర్లు వేస్తున్నాడు. సిబ్బందికి అప్పులు, సెలవులు, ఇంక్రిమెంట్లు, ఒక పోస్టు మంచి మరో పోస్టుకు ప్రమోషన్లు – క్షణాల మీద పనులు అయిపోతున్నాయి. తనను ఆశ్రయించినసిబ్బంది కోరుకున్నవన్నీ – నెల రోజుల ముఖ్యమంత్రి లాగా – ఆ ఇన్-ఛార్జి ప్రిన్సిపాల్ చక చకా సాంక్షన్ చేస్తున్నాడు. మూడు వారాలు గడిచేసరికి సిబ్బందిలో చాలా మంది రాజారావుకు అభిమానులుగా మారిపోయారు. స్టాఫ్‌కు ఇన్-ఛార్జి ప్రిన్సిపాల్‌కూ మధ్య ఇదివరకు ఎన్నడూ లేనంత మైత్రి బంధం ఏర్పడింది. సిబ్బందిసంక్షేమానికి అనేక కొత్త దారులు తొక్కాడు. – ధర్మదేవత తక్కెడలో ఒక ప్రక్క బరువెక్కువైపోయి – రెండో ప్రక్క తేలిపోయింది. ఆ కాలేజీ ఎవరికోసం పెట్టారో – ఆ పిల్లల గురించి, వాళ్ళ చదువు గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు.

ఒక రోజు ఉదయం తొమ్మిదిన్నర అయ్యేసరికి అసలు ప్రిన్సిపాల్ విశ్వనాధం ఆ కాలేజీలో అడుగు పెట్టాడు. అటెండరూ, వాచ్‌మెన్ తప్ప ఎవరూ లేరు. ప్రిన్సిపాల్‌గారి గది యింకా తెరవలేదు. తాళాలు ఇన్-ఛార్జి ప్రిన్సిపాల్‌గారి దగ్గర వున్నాయి. ప్రిన్సిపాల్ గారిని స్టాఫ్ రూంలో కూర్చోబెట్టి తాళాలు తేవడానికి ఇన్-ఛార్జి ప్రిన్సిపాల్ గారి యింటికి సైకిలు మీద వెళ్ళాడు అటెండర్. ఫస్టు బెల్ అయ్యేసరికిపిల్లలందరూవచ్చారు. కానీ టీచర్లు ఐదుగురు మాత్రమే వచ్చారు.

పదిన్నర తర్వాత తాళం చెవులు పట్టుకు వచ్చాడు అటెండర్. "రాజారావు గారు యింట్లో లేరండి. అమ్మగారిని అడిగి తాళాలు తెచ్చాను" అన్నాడు.

అప్పటికే టీచర్లలో చాలా మంది రాలేదు. వచ్చిన వాళ్ళలో కొందరు ప్రిన్సిపాల్ చుట్టూ చేరి కుశల ప్రశ్నలు వేస్తున్నారు.

ఆరు వారాలు సెలవు పెట్టిన ప్రిన్సిపాల్ నాలుగు వారాలకే వచ్చి చేరడం వాళ్ళకి ఆశ్చర్యంగా వుంది. తను చేరబోతున్నట్టు అటు కరస్పాండెంట్‌కు కాని, ఇటు ఇన్- ఛార్జి ప్రిన్సిపాల్‌కు గాని ఒక ఉత్తరమైనా వ్రాయకుండా ఆకస్మికంగా వచ్చి చేరడంలో ఆయన ఉద్దేశం ఏమిటో ఎవరికీ అంతుపట్టలేదు.

"ఇవాళే మీరు వస్తారనుకోలేదండి" అని మాత్రం పైకి అన్నారు.

"నేను సెలవు పెట్టిన పని అయిపోయింది. మిగిలిన రెండు వారాల సెలవు కేన్సిల్ చేసుకొనిచేరుతున్నాను". అంటూ లేచి స్టాఫ్ రూంలోంచి యివతలకు వచ్చాడు విశ్వనాధం.

టీచర్లతో మాట్లాడుతూ ప్రిన్సిపాల్ రూం దగ్గరకు వచ్చాడు. అటెండరు తలుపు తాళాలు తెరిచాడు. గదిలో అడుగు పెట్టిన విశ్వనాధానికిముఖంజేవురించింది. అతని వెనక లోపలికి వచ్చిన టీచర్లు ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. ఎప్పుడూ నీట్‌గా తీర్చిదిద్దినట్లు వుండే ఆ గది చిందరవందరగా వుండడమే కాదు. కాల్చి పారేసిన సిగరెట్లు, కాగితం ముక్కలు, ఖాళీ సిగరెట్

పెట్టెలు నేల మీద వున్నాయి. ఒక టీపాయ్ మీద సీసాలు, గ్లాసులు వున్నాయి. ఆ గదిలో మునుపెన్నడూ [illegible] కొత్త సోఫా ఒకటి వుంది.

ఆ పరిస్థితి చూసేసరికి అటెందరుకుగుండెదడ దడలాడింది. ఆ గదిలో యిలాంటి సామాగ్రి వుంటుందన్న సంగతి అతనికి తెలియదు. తెలిస్తే తాళంతీసేవాడు కాడు.ఏదోవంక పెట్టితప్పించుకొనేవాడు. ప్రమాదంలో పడిపోయానురా దేవుడా అనుకున్నాడు. చక చకా సీసాలు, గ్లాసులు తీసి బీరువా వెనక పెట్టాడు. స్వీపర్ని తీసుకువచ్చి గది తుడిపిస్తూ హడావుడిగా అటూ ఇటూ తిరుగుతూ అన్నీ సర్దుతున్నాడు.

గది యివతల నిలబడి చూస్తూ వున్న విశ్వనాధానికి నేల మీద మెరుస్తూ వున్న వస్తువేదో కనిపించింది. స్వీపర్ని ఆగమన్నాడు. ముందుకు వెళ్ళి నేల మీద వున్న వస్తువు పైకి తీశాడు. దాన్ని మిగతా టీచర్లు కూడా చూశారు. ఒకే ఒక వజ్రపు పొడి వున్న చెవి దుద్దు అది. అందులో ఒకాయన అది చాలా ఖరీదైన వజ్రం అని చెప్పారు.

గది పూర్తిగా సర్దిన తర్వాత విశ్వనాధం లోపలికి వెళ్లి తన కుర్చీలో కూర్చున్నాడు. ఆరోజు కాలేజీకిఆలస్యంగా వచ్చి - సరాసరి తమ క్లాసుల్లోకి వెళ్ళిపోయిన టీచర్లు - ఇంటర్వెల్‌లో ప్రిన్సిపాల్ గారిని కలుసుకోవడానికి వస్తున్నారు. నమస్కారం పెట్టి కుశల ప్రశ్నలు వేసి వెళుతున్నారు. చివర్న నలుగురు ఉమెన్‌టీచర్లువచ్చారు. వాళ్ళని చూడగానే ప్రిన్సిపాల్

"చూడండి! ఇది ఎవరిదో చెప్పగలరా?" తన ముందు టేబుల్ మీదవున్న వజ్రపుదుద్దుచూపించాడు.

[illegible] దాని పైకి తీసి చూసి వెంటనే పోల్చుకుని చెప్పారు.

"ఇది నీలమణిది!"

నీలమణిని పిలిపించి "చూడు అమ్మాయి! ఇంత ఖరీదైన వస్తువులు పెట్టుకొని కాలేజీకి రావడం మంచిది కాదు. పిల్లలకు ఆదర్శంగా వుండవలసిన టీచర్లు మీరే యిలాగ వుంటే ఎలా?" అని ఆ నలుగురు టీచర్ల సమక్షంలో ఆ వజ్రపు దుద్దు ఆమెకు యిచ్చిపంపేశాడు ప్రిన్సిపాల్!

అంతకు మించి ఒక మాట కూడా అనలేదు. ఇక విషయంపట్టించుకోలేదుప్రిన్సిపాల్!ఆయనవూరుకున్నా మిగిలిన టీచర్లు వూరుకోలేదు. గుసగుసలు ప్రారంభమయ్యాయి. ఆరా తీస్తే రసవత్తరమైన కథ ఒకటి ప్రచారంలోకి వచ్చింది.

"అయ్యో! చివరకు మన కాలేజీ వెళ్ళి మణికర్ణికా ఘట్టంలో పడింది" అన్నాడొక తెలుగు పండితుడు.

ఇది జరిగిన తర్వాత నీలమణి తిరిగి ఆ కాలేజీలో అడుగు పెట్టలేదు. ముఖం చెల్లక సెలవు పెట్టి వెళ్ళిపోయిందని కొందరు అన్నారు.

"మరో ఊళ్ళో మంచి ఉద్యోగం దొరికింది. వెళ్ళిపోయింది. ఇకరాదు" అన్నారు మరికొందరు.

-ఎవరేమనుకుంటే యేం? కరస్పాండెంట్‌గారు ప్రేమ పడి వేయించుకున్న టీచరు వెళ్ళిపోయింది.

[illegible] క్రమమైన దారిలో - పరువు మర్యాదలకు భంగం [illegible] విశ్వనాధానికి [illegible] పట్టింది. ఎనిమిదేళ్ళ కృషి నెల రోజులలో గంగలో కలిసింది. అక్కడి వాతావరణం పూర్తిగా మారిపోయింది. మార్పును గుర్తించి - మారిన పరిస్థితులకు తగినట్టు నడుచుకొనే లౌక్యం విశ్వనాధంలో లేదు. అతను తన ధోరణి మార్చుకోలేదు.

సిబ్బంది వేళకు రాకపోతే వూరుకోవడం లేదు. మందలించడమే కాక లేటు మార్కు పెడుతున్నాడు. మూడు లేట్లకు ఒక రోజు కాజువల్ లీవ్ కోసేస్తున్నాడు. కాజువల్ లీవులు లేని వాళ్ళకు లాస్ ఆఫ్ పే చేస్తున్నాడు. దానితో విశ్వనాధాన్ని సమర్ధించేసిబ్బందిలో చాలాకొంత మంది పార్టీ మార్చి - మేనేజ్‌మెంట్ వారి పక్షంలో చేరిపోయారు.

నెల రోజులు ప్రశాంతంగా గడిచిపోయాయి. అది తుఫాన్ రాబోయే ముందు వుండే ప్రశాంతత అని అనుభవజ్ఞులు గ్రహించారు. సరిగా అలాగే జరిగింది.

అసిస్టెంట్ డైరెక్టర్ రిపోర్టులో చేసిన సూచనను అనుసరించి విశ్వనాధాన్ని ప్రిన్సిపాల్ పోస్టు నుంచి రివర్టు చేస్తూ ఆర్డర్లు జారీ చేశాడు కరస్పాండెంట్!

ఇదో చాలా అన్యాయమని - ప్రిన్సిపాల్‌గా తనకు ఎనిమిదేళ్ళ సర్వీసు వుందని - ఎమ్.ఏ. డిగ్రీలో ఫస్టుక్లాస్ లేకపోయినా - సర్వీసును బట్టి తనకు ఎగ్జంప్షన్ యివ్వడానికి రూల్సులో అవకాశం వుందనీ - తను పెట్టిన ఎగ్జంప్షన్ అప్లికేషన్ రికమెండ్ చేసి మూడేళ్ళ క్రితమే అప్పటి కరస్పాండెంట్ గవర్నమెంట్‌కు పంపారని - విద్యా శాఖ అనుమతి లేకుండా కరస్పాండెంట్ తనను రివర్టు చెయ్యడం చట్ట విరుద్ధమని అతను చెప్పాడు. అపీలు చేశాడు. అయినా మేనేజ్‌మెంట్ పట్టించుకోలేదు.

రాజారావుకు ఛార్జి యిచ్చి రిలీవ్ అయి పొమ్మని విశ్వనాధాన్ని ఆదేశించాడు 'కరస్పాండెంట్' - ఆ ఆర్డరు పట్టుకొని రాజధాని వెళ్ళాడు విశ్వనాధం! గవర్నమెంట్ నుంచి ఎగ్జంప్షన్ ఆర్డర్లు తెచ్చుకుంటున్నాడని [illegible] వచ్చింది.

దాన్తో కరస్పాండెంట్ రంగంలోకి [illegible] రాజారావును తిరిగి ప్రిన్సిపాల్ సీటులో కూర్చోబెట్టి [illegible] - స్పెషల్ ఫీజు అకౌంట్లలో చాలా [illegible] వున్నందువల్ల మాజీ ప్రిన్సిపాల్ విశ్వనాధాన్నిఉద్యోగంలో నుండి సస్పెండ్ చేస్తూ మరో ఆర్డరు జారీ చేశాడు.

విశ్వనాధం క్వాలిఫికేషన్‌కు గవర్నమెంట్ ఎగ్జంప్షన్ యిచ్చినా అతను తిరిగి వచ్చి ఉద్యోగంలో చేరడానికి ఇప్పుడు అవకాశం లేకుండా పోయింది.

విశ్వనాధం పెట్టుకున్న అపీళ్ళ మీద ప్రభుత్వానికి మేనేజ్‌మెంట్‌కూ మధ్య రెండేళ్ళ నుంచి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. విద్యా శాఖ వేసిన ప్రశ్నలకు కరస్పాండెంట్ జవాబు చెప్పలేక పోతున్నాడు. వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ వస్తున్నాడు. కాలేజీకి రికగ్నేషన్ రద్దు చేస్తామనే వరకు వెళ్ళింది. 'ఆ ఫైలంతా జాగ్రత్తగా చదివాడు సత్యమూర్తి! ఇప్పుడే అతనికి పరిస్థితి చాలా వరకు బోధ పడింది.

ఈ రెండేళ్ళలోనూ పబ్లిక్ పరీక్షలలో పాస్ అయ్యే వాళ్ళ సంఖ్య పది శాతానికి పడిపోయింది. చదువు రాకుండా పరీక్షలకు కూర్చుంటున్న పిల్లలు పక్కదోవలు వెతుక్కుంటున్నారు. పరీక్షహాలులోసంక్షోభం కలిగిస్తున్నారు.

కాలేజీ రికార్డులు, ఇన్‌స్పెక్టర్ రిపోర్టులు, రిజిస్ట్రేషన్ ఫైళ్ళు అన్నీ జాగ్రత్తగా పరిశీలించిచూశాడుసత్యమూర్తి! పదేళ్ళ రికార్డు చూసిన తరువాత అతనికి అసలు కథ పూర్తిగా బోధ పడింది.

విశ్వనాధాన్ని ప్రిన్సిపాల్ పదవినుంచితొలగించడానికి గల కారణాలన్నీ అతనికిప్పుడు [illegible]. అయినా జవాబు రాయడానికి [illegible].

## "క్రోధం"

అలా అలా ఇలా ఇలా
పడిపోతూ పడి లేస్తూ పడిపోతున్నాను
చెట్టుకు ఆకులు రాలుతున్నట్లు
ఎగిరెగిరే గాలిపటం తెగిపడుతున్నట్లు
జీవితంలోంచిఒక్కో రోజుతెగిపడిపోతోంది
పగలంతా దుఃఖం
బిందువులు బిందువులుగా కురిసి
ఆవిరవుతోంది
వికసించని బాధాఖడ్గం
రాత్రి కాగానే ఆవేశాన్ని ముక్కలు
ముక్కలుగా తెగేస్తోంది
అనంగీకార మ న్క్రోధం తెలుపకపోతే
జీవితం
జీవితాంతం నడవనిశిలనుచేస్తూనిలుస్తుంది

ఈ వ్యవస్థకు
ఒక్క కన్నీటి బొట్టు విలువైనా తెలియదు
కదా
భరించలేని దుఃఖ జలఖడ్గ విలువల్ని
దారుణంగా రాక్షసంగా
యీ తరానికి బలిదానం
త్యాగశీలాన్ని వెలేసే వేళ
దేన్ని భరించినా ఏం లాభం
మౌన వ్యధను వెళ్ళగక్కని భావాన్యూనం
మృతలక్షణ హతాశయమే కదా

ఇప్పుడు వెలేసే దుఃఖనాదం
ముందుముందుయుద్ధనాదం కాబోతోంది.

—నాళేశ్వరం శంకరం


తనకు ముందువున్న కరస్పాండెంట్‌కు, కాలేజీ కమిటీకి వ్యతిరేకంగా - వున్నది వున్నట్టుగా వ్రాసి తనపై అధికారులతో తగువు తెచ్చుకోవడమా? కరస్పాండెంట్ పదవికి రాజీనామా చేసి వెళ్ళిపోవడమా? అధర్మాన్ని ఎదిరించి పోరాటానికి దిగి అష్టకష్టాలు పడడమా? అధర్మం నుంచి తప్పించుకొనిదూరంగాపారిపోవడమా? - అని ఆలోచిస్తూ వున్న సమయంలో - ఆ కాలేజీ మీద పిడుగు పడినట్టయ్యింది. అందరూ అదిరిపడి చూశారు.

మాజీ ప్రిన్సిపాల్ విశ్వనాథం కాలేజీలో అడుగు పెట్టాడు. సరాసరి కరస్పాండెంట్ గారి గదిలోకి వెళ్ళి గవర్నమెంట్ వారి ఆర్డరు కాపీ సత్యమూర్తికి యిచ్చాడు.

ఈ వార్త దావానలంలా క్షణంలో కాలేజీ అంతా వ్యాపించింది. కొందరు టీచర్లు, జూనియర్ లెక్చరర్లు భయభ్రాంతులై ఇన్-ఛార్జి ప్రిన్సిపాల్ రాజారావు చుట్టూ చేరారు. - విశ్వనాథాన్ని ప్రభుత్వం తిరిగి ప్రిన్సిపాల్‌గా నియమించిందని - గవర్నమెంట్ వారిచ్చిన 'రీ- ఇన్‌స్టేట్‌మెంట్' ఆర్డర్లు పట్టుకొని ఆయనే స్వయంగా వచ్చాడని చెప్పారు.

"ఏ పరిస్థితులలోను అతన్ని తిరిగి చేర్చుకోవడం జరగదు. కమిటీ యిదివరకే ఒక నిర్ణయానికి వచ్చింది. మీరు నిర్భయంగా వుండండి" అని రాజారావు ధైర్యం చెబుతున్న సమయంలో అటెండరు వచ్చి - "మిమ్మల్ని కరస్పాండెంట్ గారు రమ్మంటున్నారు" - అన్నాడు.

రాజారావు వెళ్ళేసరికి కరస్పాండెంట్ గదిలో విశ్వనాథంతో పాటు స్టాఫ్ మెంబర్లలో సీనియర్లుముగ్గురు కూర్చుని వున్నారు. రాజారావుకు కూడా అయిష్టంతో



నాగబంధం

వాళ్ళ సరసన కూర్చోక తప్పలేదు.

కరస్పాండెంట్ గవర్నమెంట్ వారి ఆర్డరు కాపీ రాజారావుకు చూపించాడు. అక్కడున్న స్టాఫ్ మెంబర్లు కూడా చదివారు.

"మరి మీ క్వాలిఫికేషన్ మాటేమిటి?" కరస్పాండెంట్ విశ్వనాథాన్ని అడిగాడు.

"గవర్నమెంట్ ఎగ్జంప్షన్ యిచ్చారండి!మీకు కాపీ అందలేదా?"

"లేదు. ఎన్నాళ్ళయ్యింది మీకు ఎగ్జంప్షన్ యిచ్చి?"

"ఆర్నెల్లయ్యిందండి. ఇదిగో నాకు వచ్చిన కాపీ! చూడండి" అని విశ్వనాథం తన సంచిలోంచి ఆర్డరు తీసి చూపించాడు.

అది కూడా అక్కడ వున్న నలుగురూ చదివారు.

సత్యమూర్తి గుమస్తాను పిలిచి రికగ్నైషన్ ఫైలు పట్టుకు రమ్మన్నాడు. ఫైలు తెచ్చిన తరువాత రికగ్నైషన్ అప్లికేషన్‌లో దిగువున వున్న డిక్లరేషన్ చదివివారందరికీ వినిపించమన్నాడు. గుమస్తా అలాగే చేశాడు.

'విన్నారు కదా! ఆ డిక్లరేషన్ క్రింద నేను సంతకం పెట్టి వారం రోజుల క్రితం గవర్నమెంట్‌కు పంపాను. అందులో చెప్పినట్టు - ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారి 'రికగ్నైషన్ రూల్సు'కు వ్యతిరేకంగా నేను వెళ్ళకూడదు. గవర్నమెంట్ ఆర్డర్లు పాటించి తీరాలి. ఎయిడెడ్ కాలేజీలకు, స్కూళ్ళకూ నూటికి నూరుపాళ్ళు గ్రాంటు గవర్నమెంట్ యిస్తోంది. కరస్పాండెంట్‌కు కాని,కమిటీకి కాని గవర్నమెంట్ ఆర్డర్లను ధిక్కరించే అధికారంలేదు. - విశ్వనాథం గారిని చేర్చుకొని గవర్నమెంట్ ఆర్డరు వెంటనే అమలు పరుస్తున్నాను" అన్నాడుకరస్పాండెంట్ సత్యమూర్తి!

అప్పటికప్పుడు ఆర్డర్లు పడ్డాయి. అటెండెన్సు రిజిస్టర్‌లో పేరు వ్రాసి సంతకం పెట్టాడు విశ్వనాథం.

రాజారావు కాలేజీ నుంచి సరాసరి కమిటీ మెంబర్ల దగ్గరకు వెళ్ళాడు. వేరు వేరు పనుల మీద ఎక్కడికో వెళ్ళిన సభ్యులందరూ మర్నాటి ఉదయం వరకూ ఒక చోటకు చేరుకోలేక పోయారు. చేరుకున్న తర్వాత అందరూ సత్యమూర్తి మీద ఏకగ్రీవంగా మండిపడ్డారు.

కమిటీ మెంబర్లు తొమ్మండుగురు కలిసి కాలేజీకి వెళ్ళారు. రాజారావును తిరిగి ప్రిన్సిపాల్ కుర్చీలో కూర్చోబెట్టారు. విశ్వనాథాన్ని మూడోసారి పదవీచ్యుతుణ్ణి చేశారు. - సత్యమూర్తిని కరస్పాండెంట్ పదవి నుంచి తొలగించి - అతని చోటులో మరో వ్యక్తిని కరస్పాండెంట్‌గా నియమించి - నోటీసు బోర్డులో ఆర్డరు అంటించి వెళ్ళిపోయారు.

దానితో కాలేజీ తిరిగి కమిటీ వారి చేతికివచ్చింది. కథ కోర్టుకు వెళ్ళింది.


దీపావళి శుభాకాంక్షలు

మా రాబోవు చిత్రములు:

*విశ్వనాథనాయకుడు *తేనెమనసులు

*ప్రతాపరుద్రుడు *ఓ ప్రేమ కథ

*కౌబోయ్ నెం.1

శాంతి పిక్చర్స్

శంకరాగ్రహారం నెల్లూరు. ఫోన్ : 5714